అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 188. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.11.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## 'రుతుస్రావం' పేరుతో మెట్లపైనే బాలికకు పరీక్ష

కోయంబత్తూరు :అమృత్ తెలంగాణ: రుతుస్రావం జరిగిందన్న పేరుతో 8వ తరగతి బాలికను గది వెలుపల మెట్లపై కూర్చోబెట్టి పరీక్ష రాయించడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటన తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లా పొల్లాచ్చికి సమీపంలో ఇటీవల జరిగింది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్‌గా మారడంతో అధికారులు విచారణ జరుపుతున్నారు. పొల్లాచ్చి ఎఎస్పి శ్రీస్తిసింగ్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు సెంగుట్టాయిపాళయంలోని మెట్రిక్యులేషన్ పాఠశాలలో చదువుతున్నారు. ఇటీవల పాఠశాలలో వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. రుతుస్రావంతో ఉన్న తన కుమార్తెకు ఇన్‌ఫెక్షన్లు సోకకుండా తరగతి గదిలో ప్రత్యేక డెస్కును ఏర్పాటు చేయాలని బాధితురాలి తల్లి ముందుగా క్లాస్ టీచర్‌ను కోరారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్‌తో మాట్లాడాలని టీచర్‌ను సూచించారు. దీంతో ఈ నెల 7న కుమార్తెను పాఠశాల వద్ద దింపిన తల్లి ప్రిన్సిపాల్‌ను కలిసి తన విజ్ఞప్తి తెలిపారు. ఆమె వెళ్లిన తరువాత తరగతి గది వెలుపల కూర్చోబెట్టి విద్యార్థిని చేత పరీక్ష రాయించారు.

## పోసానిపై ఆ సెక్షన్ ఎలా పెడతారు?

అమరావతి :అమృత్ తెలంగాణ: నటుడు పోసాని మురళీకృష్ణపై సూళ్లూరుపేట ఇన్స్పెక్టర్ ఉద్దేశపూర్వకంగానే కేసు నమోదు చేసి కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. మీపై కోర్టుధిక్కార చర్యలు ఎందుకు తీసుకోరాదో చెప్పాలని ఇన్‌స్పెక్టర్‌కు ఫాం 1 నోటీసులు జారీ చేసింది. విచారణను ఈ నెల 25కి వాయిదా వేసింది. అప్పటి వరకు పోసానిపై కేసులో తదుపరి చర్యలన్నీ నిలుపుదల చేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. సోషల్ మీడియా పోస్టులను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తూ బిఎన్ఎస్ సెక్షన్ 111 కింద కేసు నమోదు చేయడంపై మండిపడింది. తమ ఆదేశాలున్నా కూడా పోసానిపై అదనపు సెక్షన్లు నమోదు చేయడాన్ని ఆక్షేపించింది. అరుదుగా వినియోగించాల్సిన సెక్షన్ 111ను ఎలా అమలు చేస్తారని తిరుపతి జిల్లా, సూళ్లురుపేట ఇన్స్పెక్టర్‌ను నిలదీసింది. మీపై కోర్టు ధిక్కార చర్యలు ఎందుకు తీసుకోరాదో స్వయంగా తమ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

# దిగొచ్చిన డ్రాగన్ - భారత్‌తో ఫ్రెండ్‌షిప్‌కు సంకేతాలు

**ట్రంప్ సుంకాల దెబ్బతో మారిన వాయిస్**
**స్నేహ హస్తం అందిస్తామని ప్రతిపాదనలు**
**సరిహద్దుల్లో శాంతికపోతాలు ఎగరేద్దామని పిలుపు**
**రెండు దేశాలు కలిస్తే అద్భుత ఫలితాలని వ్యాఖ్యలు**
**వాణిజ్య రంగంలో పరస్పర సహకారం కోసం యత్నాలు**
**విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ సానుకూల స్పందన**



న్యూఢిల్లీ, అమృత్ తెలంగాణ: పొరుగు దేశం చైనాకు భారత్‌పై ప్రేమ పొంగుకొస్తోంది. హఠాత్తుగా స్నేహం చేయాలని తహతహలాడుతోంది భారత్‌తో నిత్యం కయ్యానికి కాలుదువ్విన చైనా ఇప్పుడు వెనక్కి తగ్గుతోంది. సరిహద్దుల్లో సైన్యాన్ని వెనక్కి తీసుకుంటూ, వాణిజ్య ఒప్పందాల కోసం వెంపర్లాడుతోంది. ఇదంతా ఇప్పుడే ఎందుకనే సందేహాలు చాలామందిలో కలుగుతున్నాయి. నిన్న మొన్నటి దాకా గాల్వాన్ లోయలో కయ్యానికి దిగి, అరుణాచల్ ప్రదేశ్ విషయంలో కవ్వింపు చర్యలకు పాల్పడిన చైనా అప్పుడే స్నేహ హస్తం చాస్తోంది. ఒకప్పుడు అమెరికా అధ్యక్షుడు బైడెన్ చైనా తొత్తు అని ఆరోపించేవారు. అమెరికా, చైనా కలిసి నాటకాలు ఆడుతున్నాయనే విమర్శలున్నాయి. కానీ వాస్తవం వేరు. అమెరికా రక్షణ దళాలకు మాత్రం భారత్‌తో స్నేహం చాలా అవసరం. చైనాను కట్టడి చేయాలంటే తైవాన్, వియత్నాం, భారత్ ఈ మూడు దేశాలు కీలకం. అందుకే అమెరికాకు భారత్ మిత్రుడుగా ఉండటం తప్పనిసరిగా మారుతోంది.

ట్రంప్ సుంకాల ఎఫెక్ట్..

అమెరికా అధ్యక్షుడ ట్రంప్ విధించిన భారీ సుంకాలు చైనా ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. ట్రంప్ ఇప్పటికే 125శాతం సుంకాలు వేశారు. చైనా కూడా అమెరికా వస్తువులపై 84 శాతం సుంకం విధించింది. అమెరికా వేసిన 125 శాతం సంకాలతో చైనా వస్తువులను అమ్ముకోవడం కష్టంగా మారింది. అమెరికాలో అమ్మకాలు తగ్గిపోతే చైనా వస్తువులను ఎక్కడ అమ్ముకోవాలి? ప్రస్తుతం వారి ముందున్నది ఒక్కటే మార్గం.. అదీ భారత్.

భారతదేశం అతిపెద్ద మార్కెట్..

అమెరికా జనాభా 40 కోట్లు ఉంటే, భారత్ జనాభా 140 కోట్లకు పైగా ఉంది. అమెరికాలో డాలర్లు ఎక్కువ ఉండొచ్చు కానీ, భారత్‌లో కొనుగోలు శక్తి పెద్ద ఎత్తున ఉంది. ఇక్కడ వస్తువులు అమ్మితే చైనాకు లాభాలు కురుస్తాయి. అందుకే చైనా ఇప్పుడు భారత్ ను బుజ్జగించడానికి యత్నిస్తోంది. భారత్‌లో తన మార్కెట్ విస్తరించుకోవడానికి నానా ప్రయత్నాలు చేస్తోంది. భారీ సుంకాలు తగ్గించుకుంటే కాస్త ఊరట లభిస్తుందని చైనా ఆశిస్తోంది. మొత్తంగా చైనా వెనకడుగు వెనుక చాలా కారణాలున్నాయని తెలుస్తోంది.

ఇద్దరం కలిసి పని చేద్దాం.. చైనా విదేశాంగ మంత్రి

భారత్ తో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి స్పష్టం చేశారు. ఒకరిని ఒకరు కించ పరుచుకోవడం కంటే కలిసి పని చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చాన్నారు.. ఆ దేశ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ మీట్ తర్వాత వాంగ్ యి మాట్లాడుతూ.. "ఢిల్లీ, బీజింగ్ కలిసే పనిచేసే సమయం ఆసన్నమైంది. డ్రాగన్, ఎలిఫెంట్ డ్యాన్స్ కలిసి చేస్తే బాగుంటుంది. ఇరుదేశాలు ఒకరికొకరు సహకరించుకోవాల్సిన అవసరం ఉంది. సహకారంతో పోయేదేమీ ఉండదు. సహకారం ఇచ్చి పుచ్చుకుంటే మరింత బలోపేతం అవుతాం. ఇది దేశ ప్రజలకు, దేశాలకు మంచిది" అని పేర్కొన్నారు.

సానుకూలంగా స్పందించిన భారత్?..

ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన టీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్ తో వాంగ్ యి భేటీ అయ్యారు. అనంతరం ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. దీనిపై భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ సానుకూలంగా స్పందించారు.. సరిహద్దుల్లో ఉద్రిక్తతలున్న చోట నుంచి ఇరు దేశాలు తమ బలగాలను వెనక్కి పిలపించడంతో అప్పట్నుంచీ సామరస్య వాతావరణం కనిపిస్తోందన్నారు. వాణిజ్య రంగాలలో ఇరుదేశాలు పరస్పరం సహకరించుకుంటే ముందుకు వెళ్లే అవకాశాలను కొట్టిపారేయలేమని అన్నారు.

# మేము ఏం పాపం చేశాం - దుడ్డు బియ్యం ఇస్తున్నారు

**హైదరాబాద్లో.. సన్నబియ్యం లేవ్**
**లబ్ధిదారులకు దొడ్డు బియ్యమే**
**రాష్ట్రమంతా సన్నబియ్యం పంపిణీ**
**అడ్డంకిగా మారిన ఎమ్మెల్సీ ఎన్నిక**
**కోడ్ కారణం అంటున్న దుకాణాదారులు**
**ఓటు వేసిదేమో ప్రజాప్రతినిధులు**
**నిబంధనలు వర్తించేది పేదలకా?**
**సర్కారు తీరుపై లబ్ధిదారుల ఆగ్రహం**



హైదరాబాద్, అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ఉగాది రోజున రాష్ట్రమంతటా సన్న బియ్యం పథకం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల్లో సన్న బియ్యం పంపిణీ ఏప్రిల్ నెల కోటా వచ్చేసింది. రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులంతా సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. కానీ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక పుణ్యమా అని హైదరాబాద్ సిటీ లబ్ధిదారులు మాత్రం ఈనెల దొడ్డు బియ్యమే అందుకున్నారు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 6,39,337 కార్డులున్నాయి. ఇందులో 22,98,064 లబ్ధిదారులున్నారు. ఒక్కో లబ్ధిదారునికి ఆరు కిలోల సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. అంటే.. 13,788.384 క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేయాల్సి ఉంటుంది.

ఎమ్మెల్సీ ఎన్నికతో..

ఏప్రిల్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కార్డుదారులకు రేషన్ డిపోల ద్వారా సన్నబియ్యం పంపిణీ జరుగుతోంది. అయితే..స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. దీంతో సన్నబియ్యం పంపిణీని నిలిపివేసినట్టు చౌకధరల దుకాణాదారులు చెబుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ కార్డుదారులందరికీ ఈ నెల దొడ్డు బియ్యం మాత్రమే అందించారు. కాగా, హైదరాబాద్ జిల్లాలో స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఎన్నిక ఈ నెలలో జరగనుంది. ఎన్నికల నియామావళిని ఈ జిల్లాలో ఈసీ అమలు చేస్తోంది. ఎన్నికల నియామావళి ప్రకారం కొత్త పథకాలు అమలు చేయకూడదనే రూల్స్ ఉన్నాయి. దీంతో ఉగాది నుంచి అమల్లోకి వచ్చిన సన్న బియ్యం పంపిణీ పథకం నిలిచిపోయింది. మే నెల నుంచి ఇక్కడ సన్నబియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

ఓటరును ప్రభావితం చేస్తేనే..

సాధారణంగా ఎన్నికల నియమావళి ప్రకారం.. ఓటరును ప్రభావితం చేసే అంశాలు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో హైదరా బాద్‌లోని జీహెచ్ఎంసీ కార్పొరేటర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఓటర్లుగా ఉంటారు. ప్రజాప్రతినిధులు మాత్రమే ఓటర్లుగా ఉన్నప్పుడు సన్న బియ్యం పథకం అమలు చేసినంత మాత్రనా ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం లేదు. సన్న బియ్యం అందించేది పేదలకు.

ప్రజాప్రతినిధులు ఓటు వేస్తే పేదలకు ఈ నిబంధనలు ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల సంఘం వద్ద అనుమతి తీసుకుని సన్న బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు లబ్దిదారులు కోరుతున్నారు.

# ఉప ప్రధానిగా నీతీశ కుమార్ - బీజేపీ నేత కీలక కామెంట్స్



న్యూఢిల్లీ, అమృత్ తెలంగాణ: త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ సబార్డినేట్? రానున్నారా? ఉప ప్రధానిగా బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్? కుమార్? కానున్నారా? అనే అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్? టాపిక్?గా మారింది. డిప్యూటీ పీఎం?గా నీతీశ్? ఎంపిక లాఛనమేనా అనే సందేహాలు మొదలయ్యాయి!. దీనికి బీజేపీ నేత, మాజీ కేంద్ర మంత్రి అశ్విని కుమార్? చౌబే చేసిన వ్యాఖ్యలే కారణం. ఇంతకీ అశ్వినీ కుమార్ ఏమన్నారంటే?

'ఆదే జరిగితే'

నీతీశ్? కుమార్ ఎన్?డీఏకు కూటమి బలపడడానికి నీతీశ్? కుమార్ అపారమైన కృషి చేశారని అశ్వినీ కుమార్? చౌబే అన్నారు. సంకీర్ణ ప్రభుత్వంలో ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన ఉప ప్రధానమంత్రి కావాలనేది తన వ్యక్తిగత కోరిన అని మనసులో మాట బయటపెట్టారు. ఈ కోరిక నెరవేరితే బాబు జగ్జీవన్? రామ్ తర్వాత బిహార్? గడ్డపై పుట్టిన రెండో బిడ్డ ఆ పదవిని అదిష్టించినట్లు అవుతుందని చెప్పారు.

అందుకే ఈ కామెంట్స్!

జేడీయూ అధినేత నీతీశ్ కుమార్(74) ఈ ఏడాది చివర్లో బిహార్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. అయితే అటు ఇటు కూటములు మారుస్తున్న నితీశ్ను అడ్డు తొలగించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్లు పలు మీడియా సంస్థలు కథనాలు ప్రచురిస్తున్నాయి. ఆయనను గౌరవ ప్రదంగా సాగనంపాలని, అందుకోసం నీతీశ్కు ఉప ప్రధాని పదవి ఇచ్చే అవకాశాలున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే అశ్విని కుమార్ చౌబే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# యంగ్ ఇండియా నా బ్రాండ్ : రేవంత్ రెడ్డి

**ఒలంపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు**
**ప్రతి నియోజకవర్గంలో రెసిడెన్షియల్ స్కూల్**
**సైనిక్ స్కూల్‌కు దీటుగా పోలీస్ స్కూల్**
**యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి**
**వంద కోట్ల కార్పస్ ఫండ్‌కు సహకరించాలి**
**కార్పొరేట్ కంపెనీలకు సీఎం రేవంత్ పిలుపు**



రంగారెడ్డి,అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని, అలాగే యంగ్ ఇండియా తన బ్రాండ్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మంచిరేవులలోని గ్రేహౌండ్ క్యాంపస్ సమీపంలోని యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. ?2 కిలో బియ్యం.. ఎన్టీఆర్ బ్రాండ్ అని, హైదరాబాద్లో ఐటీ.. చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని, అలాగే రైతు బాంధవుడిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి బ్రాండ్ సంపాదించుకున్నారని, ఈ రోజు తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ యంగ్ ఇండియా అన్నారు.

మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ను తెలంగాణలో క్రియేట్ చేసినట్ట సీఎం తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని గుర్తు చేశారు. ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు.. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని సీఎం గుర్తు చేశారు.తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్..

దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని సీఎం అన్నారు. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అన్నారు. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆనంద్ మహీంద్రాను యూనివర్సిటీకి చైర్ పర్సన్గా నియమించుకున్నామని చెప్పారు. ఈ రోజు యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు.

ప్రీ స్కూల్ విధానం అమలు..

ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి%ొ% ప్రీస్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

సైనిక్ స్కూల్‌కు దీటుగా పోలీస్ స్కూల్..

సైనిక్ స్కూల్ కు దీటుగా పోలీస్ స్కూల్ను తీర్చి దిద్దుతామని సీఎం అన్నారు. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. పోలీస్ స్కూల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అన్నారు. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్ కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం ?100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైందన్నారు.

# రెండంచెల భద్రత, బుల్లెట్‌ప్రూఫ్ వెహికల్, భద్రతగా స్వాత్ కమాండోస్..



అమృత్ తెలంగాణ: ముంబై ఉగ్రదాడి కుట్రదారుల్లో ఒకడైన తహవూర్ రాణా ను అమెరికా ప్రభుత్వం భారత్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. దీంతో అధికారులు ఆయన్ని భారత్‌కు తరలిస్తున్నారు. రాణాతో వస్తున్న స్పెషల్ ఫ్లైట్ మరికాసేపట్లో ఢిల్లీలోని పాలెం విమానాశ్రయంలో ల్యాండ్ కానుంది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇక రాణాను పాలెం ఎయిర్‌పోర్ట్ నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ ప్రధాన కార్యాలయానికి తరలించేందుకు బుల్లెట్ ప్రూఫ్ వెహికల్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఎయిర్‌పోర్ట్ వద్ద బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని అధికారులు సిద్ధంగా ఉంచినట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. మరోవైపు ఎయిర్‌పోర్ట్‌లో ఇప్పటికే స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ కమాండోలను మోహరించారు. బుల్లెట్ ప్రూఫ్ కారు తో పాటు కాన్వాయ్‌లో సాయుధ వాహనాలు కూడా ఉంటాయని సదరు వర్గాలు తెలిపాయి. కాన్వాయ్‌లో 'మార్క్‌మ్యాన్' వాహనం కూడా సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ వాహనం ఏ రకమైన దాడినైనా తట్టుకోగల అత్యంత సురక్షితమైన సాయుధ కారు. ఈ వాహనాన్ని సాధారణంగా తీవ్రవాదులు, గ్యాంగ్‌స్టర్లు వంటి అధిక ప్రమాదం ఉన్న వ్యక్తులను కోర్టులు, ఏజెన్సీ కార్యాలయాలకు తరలించేందుకు భద్రతా సంస్థలు ఉపయోగిస్తాయి. 16 ఏళ్ల క్రితం అంటే 2008 నవంబర్ 26న పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొబాలా సముద్ర తీరం వెంబడి దక్షిణ ముంబైలోకి ప్రవేశించిన ఈ ముఠా నగరంలో మారణహోమాన్ని సృష్టించారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ముంబై చాబాద్ హౌస్, నారిమన్ హౌస్, కామా హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో విచక్షణారహితంగా దాడులకు పాల్పడ్డారు. 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ దాడులకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడంలో రాణా కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడిపై కేసులు నమోదయ్యాయి. ఇక దాడి జరిగిన ఏడాది తర్వాత అంటే 2009లో షికాగోలో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఆయన అమెరికా లాస్ ఏంజెల్స్ జైల్లో ఇన్ని రోజులూ శిక్ష అనుభవించాడు. ఈ కేసులో తాజాగా అతడిని అమెరికా అధికారులు భారత్‌కు అప్పగించారు. నిఘా అధికారులు, దర్యాప్తు అధికారులతో కూడిన ప్రత్యేక బృందం తహవూర్ రాణాను తీసుకుని ప్రత్యేక విమానంలో అమెరికా నుంచి బయల్దేరింది. బుధవారం ఉదయం 7.10 (భారతీయ కాలమానం) గంటలకు బయల్దేరిన విమానం గురువారం మధ్యాహ్నానికి ఢిల్లీ చేరుకుంటుందని వారు చెప్పారు. రాణా ఢిల్లీలో దిగిన వెంటనే ఎన్ఐఏ అతడిని అధికారికంగా అరెస్టు చేసి తీహార్ జైలుకు తరలిస్తుంది. రాణా తరలింపు దృష్ట్యా తీహార్ జైలు వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

# కోటి 70 లక్షల రూపాయల నిధుల మంజూరు

## నిర్మాణం జరిగించిన డబుల్ బెడ్ రూమ్ ల వద్ద సౌకర్యాల కల్పనకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్.



డబుల్ బెడ్ రూమ్ ల వద్ద భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ల బ్ధిదారులు

నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 10 అమృత్ తెలంగాణ బైంసా లోని డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కోటి 70 లక్షల రూపాయలు నిధులతో నిర్మించనున్న పనులకు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ భూమి పూజ చేశారు. 80 లక్షల రూపాయల నిధులను తాగునీటి సమస్య పరిష్కారానికి వెచ్చించనున్నట్లు చెప్పారు. మరో 90 లక్షల రూపాయల నిధులను డ్రైనేజీ వ్యవస్థ కు కేటాయించడం జరిగిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగినప్పటికీ, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతోసంవత్సరాల తరబడి లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించలేదన్నారు. నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇ. ఇ. అశోక్ కుమార్, డి. ఇ.సునీల్, ఏ ఈ. విశాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి., గంగాధర్ భైంసా పట్టణ బిజెపి అధ్యక్షులు మల్లేష్, నాయకులు వడ్నప్ శ్రీనివాస్, రాము, గాలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారై అడ్వయిజరీ కమిటీ నియామకం

## సంవత్సరం లోగా ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి. గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం. కమిటీలో ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక మాజీ మంత్రి, ఒక మాజీ ఎమ్మెల్యే.



అమృత్ తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు...గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం జి.ఓ. విడుదల చేశారు. రెండేళ్ల కాలపరిమితి గల ఈ కమిటీ చైర్మన్ గా ఇండియన్ ఫారిన్ సర్వీస్ రిటైర్డ్ అధికారి, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ గా గల్ఫ్ వలసల నిపుణులు మంద భీంరెడ్డి లను నియమించారు. జిఎడి ప్రోటోకాల్, ఎన్నారై విభాగానికి చెందిన జాయింట్ సెక్రెటరీ స్థాయి ఐఏఎస్ అధికారి కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. కమిటీలో గౌరవ సభ్యులుగా మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ లను నియమించారు. గల్ఫ్ వలసలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కలిగిన ప్రవాసీ కార్మిక నాయకులుహౌ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, డా. లిజీ జోసెఫ్, చెన్నమనేని శ్రీనివాస రావు, కొట్టాల సత్యంనారా గౌడ్, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల లను కమిటీ సభ్యులుగా నియమించారు.

సీఎం హామీ నేపథ్యంలో.

గత సంవత్సరం ఏప్రిల్ 16న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ తాజ్ దక్కన్ లో గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సందర్భంగాహౌఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గల్ఫ్ తదితర గమ్యస్థాన దేశాలలోని అల్పాదాయ తెలంగాణ వలస కార్మికులకు ఆయా దేశాలలో లభిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. దేశంలోని కేరళ, పంజాబ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో గల్ఫ్ కార్మికులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలను ఈ కమిటీ అధ్యయనం చేస్తుంది. ప్రవాసీ కార్మికుల సమస్యలను అర్థం చేసుకోవడానికి, పరిష్కారాలను కనుగొనడానికి ఈ కమిటీ గల్ఫ్ దేశాలను కూడా సందర్శిస్తుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా... సమగ్ర ప్రవాస భారతీయుల విధానం (ఎన్నారై పాలసీ) రూపకల్పన తో పాటు, తెలంగాణ గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు (గల్ఫ్ తదితర దేశాల్లోని తెలంగాణ ప్రవాసీ కార్మికుల సంక్షేమ బోర్డు) ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

## ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీ.ఎం.ఈ.జీ.పీ) నార్నూర్ మండలం నడ్డం గూడా లో నార్నూర్ మండలం నడ్డం గూడ గ్రామం లో గురువారం CSC కామన్ సర్వీస్ సెంటర్ ను జిల్లా పాలనాధికారి రాజర్షి షా ప్రారంభించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ యూనిట్ / బెనిఫిషరీ పేరు : కె. సుమేద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్, గ్రా భీంపూర్, మం నార్నూర్ ,జిల్లా ఆదిలాబాద్ Financed By: TGB VII. BHEEMPUR. Mdl. Narnoor, Dist. Adialbad ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీ.ఎం.ఈ.జీ.పీ) మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వం శాఖ క్రింద సహాయం పొందబడింది నడ్డం గూడా లో కామన్ సర్వీస్ ఏర్పాటు ద్వారా 12 గ్రామాలకు లబ్ధిచేకూరుతుందని అనారు. ఈ కార్యక్రమంలో LDM ఉత్పల్ కుమార్, DIC జనరల్ మేనేజర్ పద్మ భూషణ్ రాజు, రీజనల్ మేనేజర్ ప్రభు దాస్, CSC జిల్లా మేనేజర్ రాహుల్, టీజీబీ మేనేజర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మనుగడ



జై బాపూ జై భీమ్ జై సంమిదన్ కార్యక్రమాలు పాల్గొన్న మహిళా కాంగ్రెస్ నాయకులు మొగిలి సునీత రావు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి):ఏప్రిల్ 10 నర్సాపూర్ జి మండలంలోని గొల్లమడ లొ జరిగిన జై బాపు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్మల్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సిహెచ్ భవాని అన్నారు. మండలంలోని గొల్లమడ గ్రామంలో జైబాపు, జైభీమ్, జై నంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అక్షరాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేక పోతే దేశంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు. అంబేద్కర్, గాంధీ చరిత్రను ప్రజలకు తెలియజేయడానికి గాంధీ ఫొటోలతో, రాజ్యాంగ పుస్తకాలతో గ్రామంలోని 100 మంది మహిళలతో ర్యాలీలు నిర్వహించారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కుంటాల కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు గంగామణి , నిర్మల్ కాంగ్రెస్ మహిళా వైస్ ప్రెసిడెంట్ ముసుకు గంగవ్వ, ఖానాపూర్ మండల అధ్యక్షురాలు శారద, కడెం మండల అధ్యక్షురాలు సురేఖ, మహిముదా బేగం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం రైతన్న రణం



కడెం, ఏప్రిల్ 10.అమృత్ తెలంగాణ: సదర్మాట్ ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఆందోళన బాట పట్టారు. దాదాపు లింగాపూర్, మల్లన్నపేట, ఎలగడప, దిల్దార్‌నగర్, మాసాయిపేట, నచ్చన్ఎల్లాపూర్, పెత్తార్పు, మద్దిపడగ, లక్ష్మీసాగర్, సారంగాపూర్ గ్రామాలకు చెందిన దాదాపు 300కు పైగా రైతులు తరలివచ్చి రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోతో నిర్మల్-మంచిర్యాల ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని రైతులను ఆందోళన విరమింప జేసే ప్రయత్నం చేశారు. తహసీల్దార్ ప్రభాకర్, కలెక్టర్ అభిలాష అభినవ్ వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఊరుకునేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. తహసీల్దార్ ప్రభాకర్‌కు కడెం ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి సమాచారం ఇచ్చారు. తహసీల్దార్ రైతులతో, సదర్మాట్ ఆయకట్టు అధికారులతో మాట్లాడారు. అయితే రాస్తారోకో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ రైతులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సరికాదని అన్నారు. దీంతో మీరు అందుబాటులో ఉండడం లేదని, నియోజకవర్గ కేంద్రం ఖానాపూర్ అయినప్పటికీ ఉట్నూర్‌కే పరిమితం అయ్యారని, తమ గోడు విన్నవించుకునే వారమని రైతులు సమాధానం ఇచ్చారు. అధికారులతో మాట్లాడి నీటిని అందించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే ఫోన్ కట్ చేశారు. కలెక్టర్ వచ్చే వరకు ఇక్కడే ఉంటామని కూర్చున్నారు. దీంతో తహసీల్దార్ ప్రభాకర్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, సంబంధిత అధికారులతో మాట్లాడి నీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దాదాపు గంట పాటు సాగిన రాస్తారోకో తహసీల్దార్ హామీతో విరమించారు. నీటి విడుదల విషయంలో జాప్యం చేస్తే తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని, తహసీల్దార్ హామీతోనే విరమిస్తున్నామని చెప్పారు.

మే 10వ తేదీ వరకు నీటిని అందించాలి..

జనవరి 2వ తేదీన అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులతో సమావేశం నిర్వహించారని రైతులు తెలిపారు. రైతులకు చివరి ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామని, నిరభ్యతంతరంగా సాగు చేసుకోవాలని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. దీంతో ఇంట్లో ఉన్న బంగారం తాకట్టు పెట్టి మరీ సాగు చేశారని తెలిపారు. అయితే వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు వేశాక వారబందీ పద్ధతిన నీటిని అందిస్తామన్నారు. ఏప్రిల్ 9వ తేదీన కాలువను మూసివేస్తామన్న అధికారులు పది రోజుల ముందుగానే మూసివేశారని తెలిపారు. పంటలు చివరి దశలో ఉండగా, నీటి విడుదలను నిలిపివేస్తే తమ పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగుకు దాదాపు మూడు నుంచి నాలుగు తడులు కావాల్సి ఉంటుందని, ఈ సమయంలో నీటి విడుదల నిలిపివేస్తే ఆత్మహత్యలే శరణ్యమని వాపోయారు. మే 10వ తేదీ వరకు నీటిని అందించాలని, లేకపోతే 13 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయే దుస్థితి ఉందని వాపోయారు.

నీళ్లిచ్చే వరకు పోరాటం చేస్తాం..

సదర్మాట్ ఆయకట్టు చివరి భూములకు నీటిని విడుదల చేయకపోతే అధికారుల కార్యాలయాలు ముట్టడిస్తాం. అధికారులు స్పష్టమైన హామీ ఇస్తేనే సాగు చేసినం. పంటలు చేతికొచ్చే సమయంలో నీటిని విడుదల నిలిపివేస్తే మా పరిస్థితి ఏంటీ? స్వయంగా కలెక్టర్ మద్దిపడగ గ్రామానికి వచ్చి చివరి వరకు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. సదర్మాట్ అధికారులు మాత్రం మా రైతులను కావాలనే ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మే 10వ తేదీ వరకు నీటిని ఇవ్వాలి. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయంలో ఎదుట అధిక సంఖ్యలో రైతులతో ఆందోళన చేపడతాం.- కమ్మల స్వామి, రైతు, లింగాపూర్

వారబందన్నారు.. నిలిపి వేశారు..

సదర్మాట్ కింద దాదాపు 13 వేల ఎకరాలు సాగు చేసినం. పంట చివరి వరకు నీటిని ఇస్తామని చెప్పిన అధికారులు రెండు వారాల క్రితమే కాలువను మూసివేశారు. ఈ నీటి విడుదల కోసం అనేక సార్లు అధికారులను కలిసినం. అయినప్పటికీ నీటి విడుదల విషయంలో సతాయిస్తున్నరు. బంగారం తాకట్టు పెట్టి సాగు చేసినం. పంటలు చేతికొచ్చే సమయంలో ఇలా నీటి విడుదలను నిలిపివేస్తే మా పరిస్థితి ఏంటీ. నీళ్లు విడుదల చేయకపోతే మాకు ఆత్మహత్యలే శరణ్యం. అధికారులు ఇప్పటికైన స్పందించి మా పంటలకు నీరివ్వాలి. -గుగ్లావత్ రాములు, రైతు, మద్దిపడగ

## ఆదిలాబాద్ మాల సంఘం ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి లో డాక్టర్ బి .ఆర్ అంబేద్కర్ జయంతి పోస్టల్ విడుదల చేసిన మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్




పోస్టల్ లో విడుదల చేస్తున్న మాల సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ మాల సంఘం ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి లో డాక్టర్ బి .ఆర్ అంబేద్కర్ జయంతి పోస్టల్ విడుదల చేసిన మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ సంఘ భవనంలో ఈరోజు బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా తేదీ:14.4.2025 ఇంద్రవెల్లి నందు బహిరంగ సభ నిర్వహణకు పోస్టర్ల విడుదల చేయబడునవి. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌరవనీయ అధ్యక్షులు మేకల మల్లయ్య,కోషాధికారి ప్రభాకర్, సీరియర్ నాయకులు బేర దేవన్న, సింగరి అశోక్, స్వామి, రవి,రాఘవేంద్ర, తదితరులు, ముఖ్యంగా ఈ సభ నిర్వహకులు ఇంద్రవెల్లి అధ్యక్షులు కాంబ్లే మనోహర్, ప్రధాన కార్యదర్శి కామరాజ్ వాగ్మరే మరియు ఇతర నాయకుల ఆధ్వర్యంలో Psters విడుదల చేయబడినవి

## ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల కోసం (యుడిఐడి) ఎంపిక శిబిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల కోసం అర్హుల ఎంపిక శిబిరాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో యూడిఐడి కార్డుల మంజూరుకు రెండు రోజుల పాటు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేడు దృష్టిలోపం ఉన్న దివ్యాంగులకు శిబిరం నిర్వహించామని, శుక్రవారం ఆర్థోపెడిక్ విభాగపు దివ్యాంగులకు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రేపటి శిబిరానికి స్లాట్ లు ఎంపిక చేసుకున్న వారంతా తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ రోజు శిబిరానికి 20 మంది దివ్యాంగులకు స్లాట్ బుక్ చేసుకోగా, వారిలో 12 మంది మాత్రమే శిబిరానికి హాజరైనట్లు తెలిపారు. హాజరు కానీ 8 మంది దివ్యాంగులు మళ్లీ శిబిరాన్ని ఏర్పాటు చేసినప్పుడు ముందుగా స్లాట్ లను ఎంపిక చేసుకొని రావాలని సూచించారు. దివ్యాంగులకు వారి సహాయకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శిబిరంలో అన్ని వసతులను కల్పించాలన్నారు. తాగు నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యులంతా దివ్యాంగుల వైకల్య ధ్రువీకరణ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా. గోపాల్ సింగ్, అధికారులు సృజన్ రెడ్డి, వైద్యులు, దివ్యాంగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : మాజీ విప్ రేగా కాంతారావు



కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 10 :అమృత్ తెలంగాణ: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు పిలుపునిచ్చారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు. ఈ 15 నెలల కాలంలో రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు ఆనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసి బూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు.

# సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం





అమృత్ తెలంగాణ: బెల్లంకొండ ఏప్రిల్ 10 ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్మిస్తున్నామని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజవర్గ లోని బెల్లంకొండ మండలం చిట్యాల గ్రామ పార్టీ కార్యాలయంలో గురువారం ప్రజాదర్బార్ భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు మొత్తం 116 అర్జీలు వచ్చాయి అని ఈ వినతులపై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు మండలంలో ఎక్కువగా పెన్షన్స్ రోడ్లు కాలువలు నిర్మాణం ఒంటి కనీస వసతులు పై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో పార్టీలకు అతీతంగా చేశామని డప్పులు వాయించుకున్నారు కానీ పెన్షన్స్ కనీస వసతులను కనిపించడంలో గోరంగా విఫలమైందని విమర్శించారు గాంధీజీ కలలగన్నా గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంది ఈ కార్యక్రమంలో తాసిల్దారి అశ్రీమునిషా బేగం ఏపిడిఓ వి అనిమిరెడ్డి జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు పి ఎస్ కే మస్తాన్ షరీఫ్ పెదకూరపాడు నియోజకవర్గ ఎస్టీ సెల్ కన్వీనర్ హనుమంతరావు నాయక్ మహిళా అధ్యక్షురాలు నాగమణి బాయి బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు మండల పార్టీ మాజీఅధ్యక్షుడు వర్ల వెంకటేశ్వర్లు బెల్లంకొండ సర్పంచి జ్యోతి సముద్రం సీనియర్ నాయకులు అక్కల వెంకటరామిరెడ్డి ఓర్చు ఆనందు మాజీ సర్పంచ్ మేళ శ్రీరామమూర్తి గుడిసె కొండయ్య కూటమి నాయకులు ప్రజలు అధికారులు పాల్గొన్నారు

# హెచ్ డి ఎస్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యే..,

## సేవే ప్రధానం హెచ్ డి ఎస్ ప్రమాణ స్వీకార సమావేశంలో ఎమ్మెల్యే డా" చదలవాడ..







నరసరావుపేట అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10ఏరియా ప్రభుత్వ వైద్యశాల లోని వైద్యులు సిబ్బంది సేవే ప్రధానంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం కోరారు హెచ్ డి ఎస్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం సమావేశంలో ఎమ్మెల్యే డా" చదలవాడ అరవింద బాబు ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో 200 పడకలతో నియోనేటాలజీ జనరల్ సర్జరీ జనరల్ మెడిసిన్, ఆర్థో తదితర అన్ని విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు వైద్యశాలలో నర్సింగ్ స్టాఫ్ సమస్యగా ఉందని ఆయన ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో నరసరావుపేట ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలను మెడికల్ కళాశాల గా తీర్చిదిద్దవలసిన అవసరం ఉందన్నారు. ఈ వైద్యశాలలో కార్పొరేట్ స్థా యికి దీటుగా కార్డియో న్యూరాలజీ, నెఫ్రాలజీ తదితర విభాగాల కు చెందిన పట్టణానికి చెందిన సూపర్ స్పెషలిస్ట్ వైద్యులను వారానికి ఒకసారి వైద్యశాల సందర్శించే విధంగా కృషి చేస్తున్నామన్నారు ప్రభుత్వ వైద్యశాలకు 75 పడకలతో కూడిన క్రిటికల్ కేర్ బ్లాక్ మంజూరు అయిందని దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 36 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. పల్నాడు బస్టాండ్ లోని పాత వైద్యశాలలో 100 పడకలతో తల్లి బిడ్డల యూనిట్ను ప్రారంభించడానికి కృషి చేస్తున్నామన్నారు ప్రభుత్వ వైద్యశాలలో రాత్రి సమయాల్లో కొందరు జులాయిలు ఆకతాయిలు మత్తు పదార్థాలు సేవించి గలాభా సృష్టిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని ఈ మేరకు సంబంధిత పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి అవుట్ పోస్ట్ ఏర్పాటు కు చర్యలు తీసుకుంటాను అన్నారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన హెచ్ డి ఎస్ చైర్మన్ డా"ల క్కి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి డా" కంకణపాఠి భారతి మల్లికార్జున రావు సుబ్బమ్మ,ప్రసాద్ లను అభినందించారు వైద్యశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలో పేరెన్నిటికన్నా ప్రభుత్వ వైద్యశాలల్లో నరసరావుపేట మెరుగైన స్థానంలో చరిత్ర సృష్టించింది అన్నారు తాను కరోనా టైంలో ఈ ప్రభుత్వ ఆసుపత్రి చేసిన సేవలను ప్రత్యక్షంగా చూశానని ఎవరు చేయలే ని సేవలను ఈ ప్రభుత్వ వైద్యశాల కరోనా టైం లో అందించిందని తెలిపారు ఈ వైద్యశాలను మరో 150 పడకలతో 350 పడకల టీచింగ్ వైద్యశాలగా రాబోయే రెండు సంవత్సరాల్లో కార్యరూపం దాల్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రభుత్వ వైద్యశాలకు కావలసిన అవసరాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే తాను కేంద్ర స్థాయిలో అన్ని రకాల చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హెచ్ డి ఎస్ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు వైద్యశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా"బి వి రంగారావు ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ డా"ఎన్ సురేష్ కుమార్ ఆర్ ఎం ఓ లు డా"ఏడుకొండలు దయానిధి డా"మంత్రుల నాయక్ డా"ప్రసూన డా"అలేఖ్య డా"కౌముది డా"రామేశ్వరి డా"నజియా డా"హేమ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వము మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి ప్రజా సంఘాలు ...







నరసరావుపేట అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10 స్థానిక కోటప్పకొండ రోడ్ లో మధ్యాహ్నం 12 గంటలకు జరిగిన ప్రెస్ మీట్ లో పిడియం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు, ఏబీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు బి. అంజమ్మ, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చికిన0 చిన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు. గత నెల 28వ తేదీన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారు, ఈ ప్రకటన పట్ల వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు. చతిస్గడ్ రాష్ట్ర హోం మంత్రి ఆయుధాలు వదిలి చర్చలకు రావాలి అని ప్రకటించారు, కేంద్ర హోం మంత్రి లొంగిపోవాలని చతిస్గడ్ లో ప్రకటించారు, చర్చల ప్రతిపాదన, ఎలాంటి కండిషన్ లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని పీస్ కమిటీ ప్రకటించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వము మావోయిస్టు పార్టీతో చర్చలు జరుపుతామని ప్రకటించడానికి నేటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు, భారత రాజ్యాంగం పరిధిలో ఎవరితో నైనా చర్చలు జరిపే అవకాశం ఉన్న, చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా మావోయిస్టు పార్టీతో చర్చలు జరిపి శాంతియుతంగా సమస్యలు పరిష్కారం చేసుకోవలసిన అవసరం ఉండగా, ఆపరేషన్ కగారు పేరుతో మధ్య భారతంలో నిత్యం మారణకాండ కు పాల్పడటం, దేశంలో ఉన్న సైనిక బలగాలను భారత ప్రజలపై ఉపయోగించడం సరైన చర్య కాదని, ఏ ఉద్యమాన్ని అయినా ఫలానా తారీకు లోపు నిర్మూలిస్తామని ప్రకటించడం సాధ్యం కానిది,

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం ప్రజాస్వామ్య0 కాపాడబడాలంటే వెంటనే చర్చలు ప్రతిపాదన అంగీకరించి శాంతియుత వాతావరణ0 కల్పించి, ప్రభుత్వం వైపు నుంచి ప్రకటన ఇవ్వాలని కోరుతున్నాము.

# ఈనెల 22న ఏపీలో పదోతరగతి ఫలితాలు విడుదల

అమరావతి అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10 : ఏపీలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల విడుదల తేదీని ఖరారు చేశారు. ఈనెల 22న ఫలితాలు విడుదల చేయనున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. దాదాపు 6.5 లక్షల మంది విద్యార్థులు 3,500 కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు రాశారు.

# వేలాదిమంది విద్యార్థులను విద్య ద్వారా తీర్చిదిద్దిన ఘనత కార్డ్స్ సంస్థ డి. తాళ్లూరిఅమర్నాథ్



మాచవరం అమృత్ తెలంగాణ:ఏప్రిల్ 10. దళిత పేద వర్గాల విద్య ఆర్థిక సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే కార్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రంజన్ బాబు స్థాపించారని కార్డ్స్ సంస్థ పల్నాడు ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. గురువారం మాచవరం మండలం పిల్లుట్ల గ్రామ ఎస్సీ కాలనీలో బాలబాట ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్డ్స్ సంస్థ జాయింట్ డైరెక్టర్ పుష్పలత హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం విద్యుత్ తో పాటు దళితులు సామాజిక అసమానతులను విద్య ద్వారానే తొలగిపోతాయని ఆమె అన్నారు బాలబాట ద్వారా గురుకుల పాఠశాలలో విద్యా అవకాశాల కోసం గ్రామాల్లో పనిచేస్తున్నామన్నారు ఈనెల 5 న బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకల నుండి ప్రారంభమైన ఈ సదస్సుల్లో భాగంగాపిల్లుట్ల గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు అనంతరం బాలబాట దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బాలబాట మాచవరం మండలం ఏ సి ఓ విజయ్ కుమార్అధ్యక్షతనజరిగినఈకార్యక్రమంలో డివో.మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు

# అన్నదానమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా ...



సత్తెనపల్లి అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10 సత్తెనపల్లి పట్టణం 21వ వార్డు నందు అన్నదాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని.ప్రత్యేక పూజలు నిర్వహించి.స్వామివారిని దర్శించుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు.కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మార్కాపురం అటవీ శాఖ రేంజ్ అధికారికి జైలు శిక్ష మరియు జరిమానా..



మార్కాపురం అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10గతంలో పనిచేసిన సూళ్లూరుపేట అటవీశాఖ మహిళా ఉద్యోగిని పై లైంగిక వేధింపుల కేసు నమోదు. అప్పటి లైంగిక కేసులో బుధవారం సులూరుపేట సివిల్ జడ్జ్ ఎస్. అనిల్ కుమార్ తీర్పు ఇవ్వడం జరిగిందిరేంజ్ అధికారి వరప్రసాద్ కు మూడు నెలలు జైలు శిక్ష మరియు ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చిన వైనం..ప్రస్తుతం మార్కాపురం అటవీశాఖరేంజ్అధికారిగా కొనసాగుతున్న వరప్రసాద్..

# కొండూరుకు స్వర సుధా సమ్మాన్,




తిరుపతి అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10 తిరుపతి జిల్లా గూడూరు మండల పరిధి విందూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత కొండూరు వెంకటేశ్వరరాజుకు స్వర సుధా సమ్మాన్ పురస్కారం లభించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, హాత్ రస్ పట్టణానికి చెందిన సాస్ని సైన్సు క్లబ్, సుశీల ఫౌండేషన్, మరియు బేసిక్ ఎడ్యుకేషన్ మూమెంట్ ఆఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వీడియో కవితల పోటీలో పాల్గొని ఆయన ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించి అంతార్జాలంలో అందిన ధృవపత్రాన్ని వెంకటేశ్వరరాజు గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డివిఎన్ మల్లిఖార్జునరావు చేతుల మీదుగా అందుకున్నారు.

# సీఎం చంద్రబాబుకు వాకాటి వారి వివాహ ఆహ్వానం



అమృత్ తెలంగాణ:తిరుపతి జిల్లా ఏప్రిల్ 10 నాయుడుపేట. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి లక్ష్మీ గీతా దంపతులు తమ కుమార్తె వివాహ మహోత్సవానికి విచ్చేయాలని కోరుతూ పెండ్లి పత్రిక అందజేశారు. ఉండవల్లి లోని సీఎం చంద్రబాబు నివాసంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించి, ఈనెల 23వ తేదీ హైదరాబాదులో జరుగునున్న తమ కుమార్తె వివాహానికి విచ్చేయాలని చంద్రబాబుకు వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు.

# ఇరు వర్గాల మధ్య ఘర్షణ


అమృత్ తెలంగాణ: తిరుపతి జిల్లా ఏప్రిల్ 10 తిరుపతి జిల్లా ఓజిలి మండలం అత్తివరం సెజ్ పై ఆధిపత్యం కోసం రెండు వర్గాల మధ్య ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి.ఈ క్రమంలో గురువారం కంపెనీలో వర్క్ కాంట్రాక్టు విషయంలో రెండు వర్గాలు మధ్య ఒకరిపై ఒకరు కత్తులతో దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో ముగ్గురు వ్యక్తులకి తలలపై గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఓజీలి ఎస్సై స్వప్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సత్తెనపల్లిలో రైతులకు కుచ్చుటోపి వేసి పరారైన మిర్చి వ్యాపారి....



సత్తెనపల్లి అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులు ఏదోఒక రూపంలో మోసానికి గురవుతు న్నారు. మండల పరిధి లక్కరాజుగార్లపాడుకు చెందిన ఓ మిర్చి వ్యాపారి అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. లక్కరాజుగార్ల పాడు, అబ్బూరు, 113తాళ్లూరు, యర్రగుంట్లపాడు తదితర గ్రామాల్లో రైతుల అంగీకారంతో సదరు వ్యాపారి ఏటా మిర్చి తూకాలు వేసి, వాహనాల్లో లోడు చేసుకుని తరలించేవారు. గుంటూరులో బడా వ్యాపారులకు విక్రయించి రైతులకు నగదు చెల్లించేవారు. ప్రస్తుత సీజనులో సుమారు 50 మంది రైతుల నుంచి సుమారు రూ.2 కోట్ల విలువైన మిర్చి సేకరించి, గుంటూ రులోని ఓ గోదాములో నిల్వ చేశారని, సోదరుడి సహాయంతో కొన్ని దుకాణాలకు నమూనాలు పంపి విక్రయించారని రైతులు ఆరోపిస్తున్నారు. నగదు కోసం ఆయన ఇంటికి వెళితే సుమారు పది రోజులుగా కనిపించడం లేదని చెబుతున్నారు. కొందరు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు సమాచారం.

# మాజీ సీఎం జగన్ పై అమిత్ షాకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు లేఖ రాయడం దారుణం..- వైఎస్సార్ సీపీ రాష్ట్ర డాక్టర్స్ విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్..



పిడుగురాళ్ల అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై కేసులు ఉన్నాయి అని చెప్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకు ఆనాడు వైఎస్సార్ సీపీలో చేరే సమయంలో, ఆయన వైఎస్సార్ సీపీ ఎంపీగా ఉన్న టైంలో తెలియదా..? అని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ప్రశ్నించారు.ఆనాడు జగన్మోహన్ రెడ్డిపై కేసులు పెట్టింది ఎవరో? మీకు తెలియదా..?పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డిపై ఉన్న కేసులు గుర్తుకు వచ్చాయా..? అంటూ ప్రశ్నలు సంధించారు.శవ రాజకీయాలు ఎవరు చేస్తున్నారో.. వెన్నుపోట్లు ఎలా ఉంటాయో.. మీ తండ్రి లావు రత్తయ్యని అడిగితే సరిగా చెప్తారని అన్నారు.పల్నాడులో పోలీసులు చేసే అరాచకాలు సాక్షాలతో మీకు పంపిస్తాను ఒక పార్లమెంట్ సభ్యునిగా మీరేం చేస్తారు..కేంద్రానికి రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు హత్యలపై లెటర్ రాయండి.. అని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ కోరారు.

# వర్సిటీలో పీజీ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం : ఇంచార్జీ విసి ఆచార్య అప్పారావు



క్యాంపస్ :అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10.రాష్ట్రవ్యాప్తంగా స్విమ్స్, జేఎన్టీయూ వర్సిటీలలోని వివిధ పీజీ సైన్స్ కోర్సులతోపాటు, దాదాపుగా 17 విశ్వ విద్యాలయాలలో వివిధ పీజీ కోర్సులలో 2025–26 అకడమిక్ సంవత్సరానికి చేరే ఆసక్తి ఉన్న అభ్యర్థుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ పీజీ సెట్ చైర్మన్, ఎస్వీయూ ఇంచార్జ్ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు పేర్కొన్నారు. గురువారం ఆయన విసి చాంబర్లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఏపిపిజిసెట్ – 2025 నిర్వహణ బాధ్యతలను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అప్పగించిన విషయం తెలిసిందేనని అన్నారు. ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో మార్చి 31 వ తేదీన ఏపిపిజిసెట్ – 2025 నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 2వ తేదీన ఆన్లైన్ దరఖాస్తులు ఆరంభమైనాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్షను తొలిసారిగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఏపిపిజిసెట్–2025 నిర్వహించే బాధ్యతను ఉన్నత విద్యామండలి అప్పగించిందని, ఈ సారి ఎం.ఏ, ఎం.కామ్, ఎం.ఎస్సీ వంటి పిజి కోర్సుల్లో విద్యార్థులు ఎక్కువగా చేరే విధంగా ప్రణాళికలు సిద్ధంగా చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వారి సిటీల అన్ని వర్సిటీలలో వివిధ పీజీ కోర్సులలో చేరే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసేందుకు ఏప్రిల్ రెండవ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభమైందని వివరించారు. ఆసక్తి ఉన్న డిగ్రీ పూర్తి చేసిన, డిగ్రీ ఫైనలియర్, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వివిధ కోర్సులలో చేరేందుకు అర్హులన్నారు. దరఖాస్తులను విద్యార్థులు, అభ్యర్థులు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 2వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు ఓసీ విద్యార్థులు –850/– రూపాయలు, బిసి విద్యార్థులు –750/– రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 650/– రూపాయల ఆన్లైన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన వివిధ కోర్సులు, ఆయా కోర్సులకు సంబంధించి రెగ్యులర్, సెల్ ఫైనాన్స్, మేనేజ్మెంట్ కోటాకు సంబంధించిన సీట్ల పూర్తి వివరాలతో వెబ్సైట్లో ఉంచడం జరిగిందని వివరించారు. ఏపీ పీజీ సెట్ కన్వీనర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ ఆచార్య సురేంద్రబాబు కొంగర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పీజీ సెట్ ప్రవేశ పరీక్షలో విద్యార్థులు ఆరో సెమిస్టర్ పూర్తి అవగానే వివిధ పీజీ కోర్సుల్లో చేరేందుకు అర్హులన్నారు. దీనికి సంబంధించిన కోర్సులకు సంబంధించి ఎలిజిబిలిటీ క్రైటీరియా వివరాలను సమాచారం పూర్తిగా వెబ్సైట్లో అందుబాటులో ఉందని వెల్లడించారు. విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా మే 5వ తేదీ వరకు వివిధ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వివిధ రకాల అపరాధ రుసుముతో మే 5 వరకు అప్లై చేసుకునే అవకాశం వుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత విద్య వలన ఎన్నో ఉన్నతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని సూచించారు. ఈ ఎంట్రన్స్ పరీక్ష 153 కోర్సుల్లో చేరడానికి 31 సబ్జెక్ట్స్ పరీక్షలను జూన్ 6 నుంచి 13 వరకు మూడు సెషన్స్ లలో నిర్వహిస్తారని,13 పాత జిల్లా కేంద్రాలను ఆధారంగా దాదాపు 35 పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఆర్ట్స్, కామర్స్, ఎడ్యుకేషన్, సైన్సెస్ లలో 30,534 సీట్లకు పిజిసెట్–2025 నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సారి అడ్మిషన్లలో పిజి కోర్సుల్లో విద్యార్థులు బాగా చేరుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో

# వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



పాలకోడేరు :అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10. నేటి సమాజానికి దాతల సహకారం ఎంతో అవసరమని, పాలకోడేరు సహకార సంఘం దాతృత్వంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగారణి అన్నారు. ఇంటర్నేషనల్ కోపరేటివ్ ఇయర్ కార్యక్రమాల్లో భాగంగా పాలకోడేరు సహకార సంఘం సహకారంతో భీమవరం మదర్ నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక సొసైటీ వద్ద గురువారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు, డిఎల్సిఒ వెంకటేశ్వరరావు, సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పివిఎల్ నరసింహరాజు కలెక్టర్ నాగరాణికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోపరేటివ్ పథకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వైద్యం ఎంతో ఖరీదైందని, ఈ నేపథ్యంలో పాలకోడేరు సొసైటీ అందిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. జిల్లా సహకార అధికారి నాగరాజు మాట్లాడుతూ సొసైటీల ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, దీనిలో భాగంగా శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం మదర్ నెస్ హాస్పిటల్ కో ఫౌండర్లు మానస శ్రావ్య, వంశీ శివరామరాజు, మహిళలు, చంటి పిల్లల వైద్య నిపుణులు మాధురి, సందీప్, చైతన్య వర్మ, గోకుల్ నాథ్ వైద్య సేవలు అందజేసి 200 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగరాణిని సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గోదావరి డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కునదరాజు మురళీకృష్ణంరాజు, సొసైటీ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి నాగరాజు,

సర్పంచి ఇంజేటి మరియమ్మ లక్ష్మీపతి, నీటి సంఘం అధ్యక్షులు ఏడుకొండల రాజు, మోగల్లు బాబు, పాలకోడేరు క్షత్రియ సేవాసమితి, వాకర్స్ క్లబ్ సభ్యులు రాజా రాజశేఖర్‌రాజు, అర్జున్‌రాజు, గాదిరాజు కృష్ణంరాజు (హేచరీస్ బాబు), రామకృష్ణంరాజు, తహశీల్దార్ ఎన్.భారతి విజయలక్ష్మి, ఇఒపిఆర్‌డి రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బంగారు గోపి, నాయకులు బలరాం కృష్ణంరాజు, జి.సూర్యనారాయణరాజు, కమ్మిలి రాంబాబు, జి.రాంబాబు, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలు సమస్యల్ని పరిష్కరించాలి



అనకాపల్లి :అమృత్ తెలంగాణ:ఏప్రిల్ 10.ఈరోజు రాంబిల్లి మండలం, లోవ పాలం లో ఉపాధి హామీ కూలీలు సమస్యల్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, జి దేవుడు నాయుడు, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు గత 9 వారాలుగా పనిచేస్తున్న నేటికీ వారికి డబ్బులు చెల్లించలేదని అన్నారు. రోజుకి 300 రూపాయలు కూలీ వస్తుందని చెప్పినా, ఎటువంటి మస్తార్ ప్లేస్ స్లిప్పు ఇవ్వకపోవడంతో ఎంత వస్తుందో మాకు తెలియడం లేదని అన్నారు. ఇన్ని వారాలపాటు కూలి డబ్బులు ఇవ్వకపోతే, మేము ఎలా బ్రతకాలి అని కూలీలు తమ ముందు వాపోతున్నారని అన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మా సమస్యలు వెంటనే పరిష్కరించండి అయ్యా అని నినాదాలు చేస్తూ మండు టెండలో నిరసన వ్యక్తం చేశారు. కుటుంబానికి సంవత్సరానికి, 150 రోజులు పని కల్పించాలని, రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో వేసవి అలవాన్సు పెంచి ఇచ్చే వారిని, ప్రస్తుతం ఎటువంటి వేతనాలు పెంచలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు .

# ప్రతీ నెల 9 10 తేదిలలోగర్భిణీలకు వైద్య పరిక్షలు



గణపవరం:అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 10.గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గర్భిణులకు ప్రతీ నెల 9 10 తేదిలలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వ హిస్తామని పిహెచ్ సి డాక్టర్ పి కిరణ్మయి చెప్పారు. గురువారం స్థానిక పిహెచ్ సిలో ప్రధాన మంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణీ మహిళలు నాలుగు సార్లు వైద్యపరిక్షలు చేసుకోవాలని అన్నారు. మంచి పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవాలని ఐరన్ మాత్రలు కాల్షియం బిళ్ళలు వాడాలని అన్నారు. సాధరణ ప్రసవములు ప్రభుత్వ ఆసుపత్రిలో పోసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో 73 మంది గర్భిణలకు వైద్యపరిక్షలు చేసి మందులు అందచేశారుఅంగన్వాడీ ద్వారాఅందించే పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో సిహెచ్ సి పద్మజ,స్టాఫ్‌నర్సు,డిశిరోమణి, కెసుహాసిని ఆషాలు పాల్గొన్నారు.

# జ్యోతి పూర్వాజ్.. సింపుల్ గానే హీటెక్కించేసింది



ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఆమె తాజా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. రెస్టారెంట్‌లో కాఫీ లేదా వాటర్ గ్లాస్‌తో ముస్తాబైన ఈ ఫోటోషూట్ చాలా స్టైలిష్ గా, ఫ్రెష్ గా కనిపిస్తోంది. ఈ ఫోటోలలో జ్యోతి మరీ అందంగా మెరిసిపోయింది. రెడ్ నెక్ టాప్, ఓపెన్ హెయిర్ స్టైల్, లైట్ మేకప్‌లో ఆమె లుక్ చాలా ఆకట్టుకుంటోంది. మెగాస్టార్ చుట్టూ హనుమంతుల సందడి కళ్లలో వున్న సాఫ్ట్ ఎక్స్‌ప్రెషన్స్, స్మైలింగ్ ఆమె సౌందర్యాన్ని మరింత మెరిపించాయి. ముఖ్యంగా ఆమె నాచురల్ బ్యూటీకి సోషల్ మీడియా యూజర్లు ఫిదా అవుతున్నారు. ఇటీవల జ్యోతి పూర్వాజ్ కొన్ని టీవీ షోస్, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా పాపులర్ అయింది. ఇప్పటికే కొన్ని చిత్రాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసిందామె. అయితే మోడలింగ్, గ్లామర్ ఫొటోషూట్ల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పుడు ఆమె వెబ్ సిరీస్‌లు, ఓటీటీ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో జ్యోతి పూర్వాజ్ కి ఫాలోయింగ్ భారీగానే ఉంది. ప్రతి ఫోటోపోస్ట్‌కు వేలల్లో లైక్స్, వందలలో కామెంట్స్ వస్తుండటంతో ఆమె క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తన అందాన్ని బోల్డ్‌గా, కాన్ఫిడెంట్‌గా ప్రెజెంట్ చేస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోలు చూస్తుంటే.. ఆమె కెరీర్ కొత్త దిశలో సాగుతుందని, మరిన్ని అవకాశాలు ఆమె కోసం ఎదురుచూస్తున్నాయన్న నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. సింపుల్ కానీ స్టైలిష్ లుక్స్‌లో కనిపిస్తున్న జ్యోతి, నటనతో పాటు గ్లామర్ ఆటిట్యూడ్ తో కూడా అలరిస్తోంది. త్వరలోనే ఓటీటీలు లేదా మ్యూజిక్ వీడియోల ద్వారా మరింతగా ప్రేక్షకుల మన్ననలు పొందే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇస్మార్ట్ బ్యూటీకి ఈసారైనా హిట్ దక్కేనా?



మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో అమ్మడు చేసిన మొదటి సినిమా ఈ మాయ పేరేమిటో. కానీ ఆ మూవీ ఆశించిన స్థాయిలో ఆడియన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. కావ్య ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే ఏడేళ్లు అవుతుంది. కానీ స్టార్‌డమ్ ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ మాయ పేరేమిటో తర్వాత ఏక్ మినీ కథ సినిమా చేసి ఆ సినిమాను నేరుగా ఓటీటీలో రిలీజ్ చేసి మంచి హిట్ అందుకుంది. ఏక్ మినీ కథ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న కావ్య తెలుగుతో పాటూ తమిళంలో కూడా సినిమాలు చేస్తూ వస్తోంది. అయితే అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ కావ్యకి పెద్దగా కలిసి వచ్చింది మాత్రం ఏం లేదు. దీంతో టాలీవుడ్‌నే నమ్ముకుని కావ్య సినిమాలు చేస్తూ వస్తోంది. రెండేళ్ల ముందు వరకు ఏడాదికి ఒక సినిమా చేసుకుంటూ వచ్చిన కావ్య, గతేడాది ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. మాస్ మహారాజ రవితేజతో ఈగల్, సందీప్ కిషన్ హీరోగా వచ్చి ఊరు పేరు భైరవకోన, రామ్ పోతినేని తో డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ తో కలిసి విశ్వం సినిమా చేసింది. గతేడాది కావ్య నుంచి వచ్చిన నాలుగు సినిమాల్లో ఊరు పేరు భైరవకోన సినిమా తప్పించి మిగిలినవన్నీ డిజాస్టర్లుగానే నిలిచాయి. ఈ హ్యాట్రిక్ డిజాస్టర్లు కావ్య కెరీర్ పై చాలా ఎఫెక్ట్ చూపించింది. దీంతో అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఆఫర్లు రాక కెరీర్లో గ్యాప్ తీసుకున్న కావ్య వెకేషన్ కు వెళ్లి మళ్లీ రీసెంట్ గానే తిరిగొచ్చింది. వెకేషన్ నుంచి వచ్చిన కావ్య ఇప్పుడు తిరిగి సినిమాలపై ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలోనే కావ్య ఓ సినిమాకు కమిటైనట్టు టాక్ వినిపిస్తుంది. ధమాకా డైరెక్టర్ త్రినాథరావు నక్కిన చేయనున్న అప్‌కమింగ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా కావ్య ఎంపికైనట్టు ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది.

# పింక్ అందాల బాస్ పార్టీ బ్యూటీ



ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవితో వాల్తేరు వీరయ్య సినిమాలో ఐటెం సాంగ్ చేయడంతో పాటు పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా సౌత్ ప్రేక్షకులకు సుపరిచితం అయిన బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది.




# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com